# రాజీనామా

ప్రేమ మాంచాల శ్రీ

‘‘సీ తా... ఓ సీతా...’’ సీత భర్త సురేష్ పిలుపు అది. పిలుపు అనేకంటే అరుపు అంటే బాగుంటుందేమో దానిని.

‘‘ఏంటండీ’’ వంటింట్లోంచే అంది సీత.

‘‘నేను లేచి ఎంతసేపయింది. పేపర్ చదవడం కూడా అయిపోయింది. నా మొహాన ఇంత టీ పోసేదుందా లేదా’’ గట్టిగా అన్నాడు సురేష్.


‘‘తీసుకొస్తున్నానండి. పాలు వచ్చింది ఇప్పుడేగా’’ హడావుడిగా టీ పెడుతూ అంది సీత.

‘‘మమ్మీ, నా సైన్స్ నోట్స్ కనపడడం లేదు’’ సీత కొడుకు నాని కేకేశాడు.

‘‘అక్కడే వుంటుంది. చూసుకోరా’’ చెప్పింది కూరలోకి ఉల్లిపాయలు తరుగుతూ.

‘‘లేదు మమ్మీ. నీవే కాస్త వెతికిపెట్టు’’ నానిగాడి సమాధానానికి ఇక తప్పదన్నట్టుగా అక్కడినుండి కదిలింది.

‘‘హోమ్‌వర్క్ చేసుకోగానే నీ బ్యాగ్‌లో పెట్టేసుకొమ్మని చెప్పానా లేదా’’ అంటూ గబగబా నాని బ్యాగ్‌లోని నోట్స్ లన్నీ బయటికి తీసి ఒక్కొక్కటీ చెక్ చేయసా





గింది. తీరా చెక్ చేస్తుంటే సైన్స్ నోట్స్ వాటిలోనే వుంది.

"ముందే సరిగా బ్యాగ్‌లో చూసుకొమ్మని చెప్పానా" అంటూ నోట్స్ నాని చేతిలో పెట్టి గబగబా కిచెన్‌లోకి పరిగెత్తింది సీత. కాని, అప్పటికే ఆమె స్టౌ మీద పెట్టిన టీ కాస్తా పొంగిపోయింది. ఉస్సూరుమంది సీతకి.

మళ్ళీ టీ కలిపి పెట్టి, మరోసారి స్టౌమీద కూర పోపు వేసింది.

"సీతా, మీ మామయ్యకి రాత్రి నుండి గొంతు పట్టేసినట్టు వుందిట. కాస్త మిరియాల చాయ్ చెయ్యమ్మా" సీత అత్తగారి ఆజ్ఞ.

"అలాగే అత్తయ్యా" అంటూ భర్తకి టీ ఇచ్చి మళ్ళీ మామగారికి సపరేట్‌గా మిరియాల చాయ్ కలిపింది.

"అమ్మా అన్నయ్య నా పెన్ను లాక్కున్నాడే". మామగారికి టీ ఇచ్చి వస్తుంటే సీత కూతురు ఫిర్యాదు చేసింది.

"అబ్బబ్బా, ఏంటి మీ గొడవ. కాసేపు కూడా కుదురుగా వుండలేరు. వెళ్ళు ఇక్కడినుండి" విసుక్కుంది కూతుర్ని.

"ఏమోయ్ స్నానానికి నీళ్ల తోడావా" అంతలోనే భర్తగారి ప్రశ్న.

"ఆ... ఆ... తోడుతున్నాను" కంగారుగా బదులిచ్చి కూతురి వైపు తిరిగి "టేబుల్ మీద టిఫిన్ పెట్టాను. వెళ్ళి టిఫిన్ చెయ్" గట్టిగా అంది కూతురితో. సీత కూతురు మొహం మాడ్చుకుని వెళ్ళిపోయింది అక్కడి నుండి.

ఎలాగయితేనేం భర్తగారి విసుర్ల మధ్య, అత్తగారి ఆజ్ఞల మధ్య, పిల్లల పేచీల మధ్య ఎలాగోలా పని ముగించుకుని తొమ్మిది గంటలకు బస్టాండ్‌కు చేరుకుంది సీత.

సీతది ప్రభుత్వోద్యోగం. సురేష్‌ది కూడా ప్రభుత్వోద్యోగమే. జీతం ఇద్దరికీ దాదాపు సమానంగానే వస్తుంది. సమానత్వం లేనిదల్లా బాధ్యతల విషయంలోనే.

సీత ఆరు గంటలకు లేచి తొమ్మిది గంటల దాకా ఇంటి పనితో సతమతమవుతుంటే, సురేష్ మాత్రం తాపీగా ఏడు గంటలకు లేచి, భార్య ఇచ్చిన టీ తాగుతూ, ఎనిమిది గంటల దాకా తీరిగ్గా పేపర్ చదువుతాడు. ఆ తరువాత స్నానం చేసి, టిఫిన్ తిని భార్య పెట్టిన టిఫిన్ బాక్స్ డిక్కీలో పెట్టుకుని, స్కూటర్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోతాడు. కనీసం భార్యను బస్టాండ్‌లో డ్రాప్ చెయ్యాలనే ఆలోచన కూడా అతనికి రాదు. వచ్చినా పాటించడు. సీత మాత్రం భర్త వెళ్ళిపోయాక పిల్లల్ని స్కూల్ వ్యాన్‌లో ఎక్కించి, తను నడుచుకుంటూ బస్టాండ్ చేరుకుంటుంది.

ఆఫీస్‌లో సురేష్, సీత చేసే పని సమానమే అయినా, సాయంకాలం ఇంటికొస్తే అంతా అసమానత్వమే మళ్ళీ.

సురేష్ ఆఫీస్ నుండి రావడంతోనే కాళ్ళు బార్లచాపుకుని అలసట తీర్చుకుంటాడు. సీత మాత్రం ఆఫీసు నుండి రావడంతోనే కిచెన్‌లోకి వెళ్ళి స్టౌమీద టీ పెడుతుంది. ఆ తరువాత కాళ్ళు, చేతులు, మొహం కడుక్కుని 'అలసిపోయిన భర్తకీ', అత్తమామలకీ టీ ఇచ్చి, తనూ ఓ కప్పు తీసుకుంటుంది.

ఇంతలోనే పిల్లలు స్కూల్ నుండి వస్తారు. వారిని ఫ్రెష్ అప్ చేయించి, వారితో హోమ్‌వర్క్ చేయిస్తుంది. మధ్యమధ్యలో అత్తా, మామయ్యలకు అవసరమైనవి అందిస్తుంది. ఆ తరువాత రాత్రి వంట, అందరికీ భోజనాలు వడ్డించడం, పొద్దుటి కోసం కూరగాయలు సిద్ధం చేసుకోవడం ఇలా ఏదో ఒకటి పడుకునేంతవరకూ యంత్రంలా కదుల్తూనే వుంటుంది. కాని, సురేష్ అలా కాదు.

అతను భార్య ఇచ్చిన టీ త్రాగి, ప్రొద్దున చదవగా మిగిలిపోయిన పేపర్‌లోని చిన్నచిన్న వార్తలు చదువుతాడు. ఆ తరువాత ట్రిమ్‌గా తయారయి, చౌరస్తాకనో, ఫ్రెండ్స్ దగ్గరికనో బయలుదేరుతాడు. వారితో కాసేపు మూడుముక్కలాట ఆడి ఎనిమిదిన్నరకి ఇంటికి చేరుకుంటాడు. ఆ తరువాత భోజనం చేసి పడుకుంటాడు. అప్పటిదాకా సీత ఇంటి పనితో అత్తా, మామ సేవలతో, పిల్లల పనులతో సతమతమవుతూనే వుంటుంది.

బస్ రావడంతో ఆలోచనలు మాని ఎక్కింది సీత. అది ఫుల్ రష్‌గా వుంది. నిత్యం అలవాటయిన

## పాపం అనిల్

సక్సెస్‌లు వస్తున్నప్పుడు హీరోలకి బ్రహ్మారథం పడతారు. ఫెయిల్యూర్స్ వస్తే ఆ హీరోనే అందరివెంటాబడినా ఎవరూ పట్టించుకోరు. అనిల్ కపూర్‌కి ఆ స్థితి వచ్చినట్టుంది. ఫిరోజ్ నడియాడ్‌వాలా తీస్తున్న 'దివానేహుయే పాగల్' నుంచి అనిల్‌ని తొలగించి అక్షయ్ కుమార్‌ని తీసుకున్నారు. ఫిరోజ్ తీసిన 'ఆన్-మెన్ అట్ వర్క్' సినిమా ఘోరంగా ఫ్లాప్ కావడంతో 'దివానే హుయే పాగల్' సినిమా స్క్రిప్ట్ మొత్తం మార్చిపడేయడమే కాకుండా ఏకంగా హీరోనే తప్పించేశారు. అయినా అనిల్ కపూర్ మటుకు తాను ఆ సినిమాలో నటిస్తున్నట్టే స్టేట్‌మెంట్స్ ఇస్తున్నాడు. తనని ఆ సినిమా నుంచి డిస్‌మిస్ చేశారనే విషయం ఈ సెల్‌ఫోన్ల యుగంలో కూడా అనిల్‌కి తెలియకపోతే ఏమనుకోవాలి?

తోపులాట. చిరాకేసింది సీతకి. కాని, ఏంచేయగ లదు. నిస్సహాయత.

ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఆగింది బస్. సీతలో కంగారు. ఆలస్యమయితే బాస్‌తో చీవాట్లు పడడ మేమోగాని, ఆ వంకతో పిలిచి అతను చేసే వెకిలి చేష్టలే కష్టమనిపిస్తాయి సీతకి. సిగ్నల్ పడింది. బస్ కదిలింది. కాని, సీత భయపడ్డట్టుగానే ఆలస్యం జరిగింది.

తను ఆఫీసులోకి వెళ్ళేసరికే ఉద్యోగులు సంతకం చేసే రిజిష్టరు బాస్ గదిలోకి వెళ్ళిపో యింది. నీరుగారిపోయింది సీత. భయంగానే బాస్ గదిలోకి వెళ్ళి ఆలస్యానికి సంజాయిషీ ఇచ్చుకుని, ఆయన వెర్రిమొర్రి చేష్టలు ఓపికతో భరించి, తరు వాత 'బ్రతుకు జీవుడా' అనుకుంటూ వచ్చి తన సీట్లో కూర్చుంది.

ఆమెలో చెప్పలేనంత అలసట. ఇంకా తను చెయ్యాల్సిన ఆఫీసు పని మొదలే కాలేదు. అప్పటికే ఆమె చాలా అలసిపోయింది. నెమ్మదిగా ఆమె టేబు ల్‌పైన వున్న ఫైల్ చేతుల్లోకి తీసుకుంది. దానిపై ఆమెకు ఎంతకూ మనసు లగ్నం కాలేదు.

ఆమె మనసునిండా ఆలోచనలు, అలజడి, మానసిక సంఘర్షణ. రోజుకు ఇరవై గంటలు యంత్రంలా పనిచేస్తున్నా, భర్త నుండి తను ఆశించిన ప్రేమగానీ, ఓదార్పుగానీ లభించవు. మరి గుర్తింపు లేని శ్రమ ఎవరికోసం. ఎందుకు ఇంతలా తను వెంపర్లాడటం. అందరున్నా తను ఒంటరి. తనను అర్థం చేసుకునే వారు కాని, తనకు ఓదార్పునీ, ఊరటనీ కలిగించేవారు కానీ ఎవరూ లేరు.

నిజమే! స్త్రీ చాలా ఎదిగింది. చాలాచాలా అభి వృద్ధి చెందింది. స్త్రీ విద్య అనర్థదాయకం అనే అజ్ఞానం నుండి, బయటికి వచ్చి విజ్ఞాన సముపా ర్జన చేస్తోంది. నాలుగు గోడల మధ్య జరిగిన ఎన్నో ఏళ్ళ అణచివేత తరువాత స్త్రీ బయట అడుగుపెట్టి ఉద్యోగాలు చేయడమే కాదు. అన్ని రంగాలలో కూడా ముందుకు దూసుకెళ్తోంది. కాని, దీనివల్ల స్త్రీకి ఒరుగుతున్నదేమిటి? స్త్రీకి దక్కుతున్న సామా జిక గౌరవం ఎంత?

తనతో సమానంగా సంపాదించే భార్యను, తన కంటే ఎక్కువ శ్రమించే భార్యను భర్తలు ఒక డబ్బు సంపాదించే యంత్రంగానే చూస్తున్నారు గానీ, ఎంతమంది అర్థం చేసుకుంటున్నారు. పాతకా లంలో అయితే స్త్రీకి కేవలం ఇంటి బాధ్యతలు మాత్రమే వుండేవి. కాని, నేడు వాటికి తోడు ఉద్యోగ బాధ్యతలు కూడా. అయినా స్త్రీ సామాజిక పరిస్థి తిలో ఏమయినా మార్పు వచ్చిందా. లేదు. రాలేదు సరికదా ఆనాటికంటే ఎక్కువగానే ఇంటా,బయటా నలిగిపోతోంది స్త్రీ.

బాధగా కణతలు నొక్కుకుంది సీత.

''మేడమ్, మిమ్మల్ని బాస్ రమ్మంటున్నాడు'' ప్యూన్ పిలుపుతో ఉలిక్కిపడి ఈ లోకానికి వచ్చింది సీత. ఆలోచనలు మాని బాస్ రూమ్‌వైపు కదిలింది. ఆమె వెళ్ళేసరికి బాస్ మొహం కోపం, అసహనం, విసుగు మొదలైన భావాలతో జేవురించినట్టుగా వుంది.

ఆయన మొహం చూడగానే సీత ''ఈరోజు నాకు ఏదో మూడినట్టే వుంది'' అనుకుంది. ఆమె ఊహించినట్టుగానే బాస్ ఆమెను చూడగానే అంతె త్తున లేచాడు.


''చేసే పనిమీద సిన్సియారిటీ లేంది ఎందు కమ్మా, మీలాంటి వాళ్ళు ఉద్యోగాలు చేయడం'' విసురుగా అన్నాడు అతను.

మరీ అంత హార్ష్‌గా అంటాడని ఊహించని సీత ఆ మాటలకి బాగా హర్ట్ అయింది.

''ఏమయింది సార్'' అంది ఫీలింగ్స్ కనపడ కుండా జాగ్రత్తపడుతూ.

''ఏమయిందా, మీ మీద నమ్మకంతో మీరు మొన్న కంప్లీట్ చేసి ఇచ్చిన ఫైల్ చెక్ చేయకుండా

## చావుతెలివి



సామాన్యుడు చావుబతుకుల మధ్య వున్నాడు. ఎవరెవరో పరామర్శించి వెళుతున్నారు. ఒక రాజకీయ నాయకుడు కూడా వచ్చి సామాన్యుడి కాళ్లకు దండమెట్టి ''మీకోసం మా ప్రభుత్వం ఎన్నెన్నో పథకాలు సిద్ధం చేస్తుంటే, తమరు తొందరపడి పోవడం న్యాయమేనా?'' అని దీనంగా అడిగాడు.

సామాన్యుడు ఏదో చెప్పబోయాడు. నోటమాట రాలేదు. విశ్వప్రయత్నం చేసి చివరికి అతికష్టం మీద ఒక కాగితంలో ఏదో గెలికి ప్రాణాలు వదిలాడు.

''ఈ సామాన్యుడి ఆఖరి సందేశంలో తనకేదో మహత్తరమైన ఉపదేశమే వుండి వుంటుందనుకున్న నాయకుడు వెంటనే ఆ కాగితం మడత విప్పాడు.

''అయ్యా! తమరి కాలు నా ఆక్సిజన్ పైపు పైనుంచి తీస్తే నా చావు నే చస్తాను'' అని వుంది.




# ఆధునిక దంత వైద్యం

డా॥ పి.వి. పార్థసారథి,
M.D.S., FAACD (U.S.A)
కాస్మటిక్ డెంటల్ స్పెషలిస్ట్

## అందమైన చిరునవ్వు అర్జంటుగా కావాలా?

అందమైన చిరునవ్వుకున్న విలువ దాని అవ సరం వచ్చేదాక గుర్తించం. తీరా ఏ పిల్లల పెళ్ళిళ్ళు దగ్గర పడ్డపుడో దంత వైద్యుడగుపిస్తాడు. చికిత్స కూడా అర్జంటుగా పూర్తయి ఫలితాలు వెంటనే కావాలని డిమాండు చేసే వారే ఎక్కువ. వీరి కోసం దంతవైద్యం కూడా తన స్వరూపాన్ని మార్చుకొని ఇన్‌స్టంట్ చికిత్సలతో అద్భుత ఫలితాలనిస్తుంది. ఎలా గంటే...

ఒకప్పుడు ఎత్తు పళ్ళు సరిచేసుకోవడానికి సంవత్సరాల కొద్దీ క్లిప్పులు వాడాల్సి వచ్చేది. ఒక నెల రోజుల్లో పెళ్ళంటే ఎత్తు తగ్గించడం కుదరదు కదా! ఆర్థోగ్నాతిక్ సర్జరి అనబడే ఆధునిక చికిత్సా విధానం ద్వారా ఎత్తు పళ్ళను ఒక్క రోజులో తగ్గిం చొచ్చు. ఎలా చెయ్యాలి? అందరికి చెయ్యొచ్చా? దాన్ని దంతవైద్యుడే నిర్ణయిస్తాడు.

మునుపు ముందు పళ్ళు విరిగితే దాన్ని సరి చెయ్యడం ఓ పెద్ద సమస్యే. మరిప్పుడో.. విరిగిన పళ్ళను సాధారణ ఆకృతికి తీసుకురావడం చిటికె లో పని. అంతా ఓ గంట లోపలే అయిపోతుంది.

అలాగే ముందు పళ్ళూడిపోతే వేరే పన్ను బిగించడానికి వారాలో, నెలలో ఆగాలని అనుకునే వారు. ఈ రోజు అలా కాదు పళ్ళూడిన సాయం



విరిగిన పన్ను (చికిత్సకు ముందు)



ఒక గంటలో చికిత్స తర్వాత

కాలానికే కృత్రిమ దంతాలు అమర్చగల అద్భుత టెక్నాలజి అందుబాటులో ఉంది. ఇవి ఎవ్వరు గుర్తుపట్టలేనంత నాచురల్‌గా కనిపిస్తాయి.

రంగుమారిన పళ్ళకు చికిత్స దంతవైద్యుడికే ఒక సవాలుగా ఉండేది. ఇప్పుడు నీళ్ళు తాగినంత సులభంగా పసుపచ్చని పళ్ళని సైతం క్షణాల్లో ముత్యాల్లా మెరిపించే అవకాశం దంత వైద్యం కల్పిస్తుంది. ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో...

## పార్థ ఉచిత దంత వైద్యశాల & రీసర్చి సెంటర్

600/44/77, పెద్దకాపు లే ఔట్, తిరుపతి.
ఫోన్: 0877-2250555, 2250105

సంతకం చేసి హెడ్ ఆఫీసుకి పంపాను. అందులో అన్నీ పొరపాట్లే వున్నాయంటూ ఫోన్ చేసి మరీ చీవాట్లు వేశారు'' మండిపడుతూ అన్నాడు.

సీత అవమానభారంతో తల దించుకుంది.

''పని చేయడం ఇష్టం లేకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూచోండి. అంతేకాని, ఆఫీసుకి వచ్చి మాలాంటి సిన్సియర్ ఆఫీసర్ల ప్రాణాలు తీయకండి'' అన్నాడు.

ఆ మాటతో సీత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ''కనీసం పూర్తిచేసిన ఫైల్‌ని చెక్ చేయకుండా హెడ్‌ఆఫీస్‌కి పంపడమా సిన్సియారిటీ అంటే'' అనాలనుకుంది, కాని అనలేదు.

అతనన్నట్టుగా రాజీనామా చేస్తేనేగానీ, ఈ బాధల నుండి నాకు విముక్తి లభించేట్టు లేదు. అపుడయినా లభిస్తుందా లేక మరేమయినా కొత్త బాధలు వస్తాయా, ఏమో...

''ఇంకా నిల్చున్నారేం. వెళ్ళండి. ఇంకాసేపట్లో హెడ్ ఆఫీస్ నుండి ఆ ఫైల్ వస్తుంది. అది సరిచేసి తీసుకురండి. ఇదిగో ఈ ఫైల్‌కూడా కంప్లీట్ చేసి తీసుకురండి. ఇక మీరు వెళ్ళొచ్చు'' అన్నాడు చికాగ్గా.

దుఃఖం పొంగుకొచ్చింది సీతకి. ఉబికి వచ్చే కన్నీళ్ళని ఆపుకుంటూ తన సీట్లోకి వెళ్ళింది. అసహాయతతో చేతిలోని ఫైల్ టేబుల్‌పైకి గిరాటేసి నిశ్శబ్దంగా ఏడుస్తూ కూచుండిపోయింది.

స్టాఫంతా ఓ క్షణం ఆమెను జాలిగా చూసినా, అందరూ అలాంటి బాధితులే కాబట్టి వెంటనే తిరిగి తమ పనిలో నిమగ్నమయ్యారు.

* * *

తండ్రికి ఆరోగ్యం బాగా లేదని ఉత్తరం రావడంతో రెండురోజులు సెలవు పెట్టి పుట్టింటికి వెళ్ళింది సీత. కూతురిని చూడగానే అనసూయమ్మకి దుఃఖం ఆగలేదు. కూతురిని పట్టుకుని వలవలా ఏడ్చింది. తల్లికి ధైర్యం చెప్పి అసలు విషయమేంటో అడిగింది సీత.

అనసూయమ్మ ఏడుస్తూనే చెప్పింది డాక్టర్లు తండ్రికి గుండె ఆపరేషన్ చేయాలన్నారని. తల్లి చెప్పింది విని అవాక్కయింది సీత. ఎప్పుడూ ఆరోగ్యంగా వుండే తన తండ్రికి గుండె జబ్బంటే ఆమెకు నమ్మకం కలగలేదు.

డాక్టర్లు ఆపరేషన్‌కి పెద్దమొత్తమే అవుతుందన్నారని. ఇంట్లో ఉన్నదీ, ఒంటిమీద వున్న బంగారం, కొద్దిపాటి స్థలం అమ్మినా ఇంకా ఆపరేషన్‌కి పాతికవేలు తక్కువ అయ్యాయని తల్లి చెప్తుంటే చాలా బాధపడింది సీత.

ఎలాగయిన తను డబ్బు అరేంజ్ చేసి తీసుకొస్తానని తల్లితో చెప్పి, ఓదార్చి తిరిగి బస్సు ఎక్కింది సీత.

* * *

''అయితే ఏమంటావు'' కోపంగా అన్నాడు సురేష్.

''అది కాదండీ. మా నాన్న ఆపరేషన్‌కయ్యే ఆ పాతికవేలూ మనం సర్దితే బాగుంటుందని...'' నెమ్మదిగా అంది సీత.

''నో. నాకిష్టం లేదు'' నిక్కచ్చిగా అన్నాడు.

''మా నాన్న ఆరోగ్యం కుదుటపడ్డాక, ఎలాగూ మన డబ్బు వద్దన్నా తిరిగి ఇచ్చేస్తాడు. మనం చేయాల్సిందల్లా డబ్బు సర్దుబాటు అంతే'' సాధ్యమయినంత కన్విన్సింగ్‌గా అంది.

''ఆహా. అలాగా. మరి ఆపరేషన్ మధ్యలో టపా కట్టేస్తే'' వ్యంగ్యంగా అన్నాడు.

ఆ మాటలకి చివాల్న తలెత్తి తీక్షణంగా భర్తవైపు చూసింది సీత. భార్య మొహంలో ఎపుడూ అంత కోపం చూడని సురేష్ కొంచెం వెనక్కి తగ్గాడు.

''ఏది ఏమయినా నేను డబ్బు ఇవ్వడానికి ఒప్పుకోను'' అని చెప్పి అక్కడినుండి వెళ్ళిపోయాడు సురేష్. సీత ఒంటరిగా మిగిలిపోయింది గదిలో.

గదిలో నుండి బయటికి వెళ్ళిన సురేష్ తన బలం పెంచుకోవడం కోసం విషయాన్ని తన తల్లిదండ్రుల చెవిలో ఊదాడు. ఇక వాళ్ళ నోళ్ళు ఊరుకుంటాయా. సీతకు వినిపించేలా సాధింపులు మొదలుపెట్టారు. ఇది మరీ బాధించింది ఆమెని.

నిస్సారంగా మంచంపై కూచుండిపోయింది.

అసలు ఎందుకీ మనుషులు ఇంత సంకుచితంగా ఆలోచిస్తారు. మనిషి ప్రాణాలకంటే కూడా డబ్బే ముఖ్యమా వీరికి. పెళ్ళయిన పదేళ్ళ నుండి తన సంపాదన కదూ దోచుకుంటోంది. నా తల్లిదండ్రులే నన్ను చదివించకపోయి వుంటే, ఉద్యోగస్తురాలిని చేయకపోయి వుంటే వీరికి నేను సంపాదించి ఇచ్చేదాన్నా. మరి వారికోసం కాస్త కూడా ఖర్చుపెట్టే స్వేచ్ఛ లేదా.

కని, పెంచి, చదివించి, పెళ్ళి చేసి అత్తవారింటికి పంపేదాకా తమ రక్తాన్ని చెమటగా చేసుకుని కష్టపడే ఆడపిల్లల తల్లిదండ్రులకు చివరికి దక్కేది ఏమిటి? అల్లుడి ఇంటి ఛీత్కారాలు, సాధింపులు. అంతేనా.

అత్తగారింటిలో అసలు కోడలు హక్కులు, ఆమె భవితవ్యం ఏమిటి? అత్తింటి వారికి అణిగిమణిగి వుండటంపైనే స్త్రీ జీవనం, ఆమె మనుగడ ఆధారపడి వున్నప్పుడు ఇక స్త్రీ చదువుకోవడమెందుకు, ఉద్యోగాలు చేయడమెందుకు. అసలు ఎక్కడ వచ్చింది స్త్రీకి ఆర్థిక స్వేచ్ఛ.

ఆలోచనలతో తల పగిలిపోతోంది సీతకి. ''అమ్మా ఈ ప్రాబ్లమ్ ఎలా చేయాలో చెప్పవమ్మా'' అంటూ కూతురు మాథ్స్ నోట్స్ తీసుకుని వచ్చింది. సీత కూతురికి ఆ ప్రాబ్లమ్ ఎలా చేయాలో చెప్పి పంపించింది.

ఆ తరువాత పనులన్నీ మౌనంగానే చేసింది సీత. రాత్రి పదవుతుందనగా మొహం వేళ్ళాడేసుకుని వచ్చాడు సురేష్. అతని మొహం చూడగానే సీతకి అర్థమయిపోయింది. సరదాగా స్నేహితులతో ఆడే పేకాటలో డబ్బు పోగొట్టుకున్నాడని.

మౌనంగానే అతనికి అన్నం వడ్డించింది. సురేష్ కూడా ఏం మాట్లాడలేదు. మాట్లాడితే ఎక్కడ డబ్బు విషయం ఎత్తుతుందో అని తను కూడా మిన్నకుండిపోయాడు.

* * *

తెల్లవారింది. సీత నిద్రలేచి తన పనుల్లో పడింది. కాని, రోజులాగా ఏ హడావిడీ లేదు ఆమెలో. నిదానంగా చేస్తోంది. పిల్లలని కూడా విసుక్కోకుండా వారికి కావలసినవి ఏవిటో చూసి పెట్టింది. సురేష్ అసలు ఆమెను పట్టించుకోకుండా తన టిఫిన్ బాక్స్ తీసుకుని స్కూటర్ వైపు నడిచాడు.

''ఒక నిమిషం ఆగండి'' లోపలి నుండి వస్తూ అంది సీత. సురేష్ ప్రశ్నార్థకంగా చూశాడు ఆమె కళ్ళల్లోకి. సీత ఒక కవర్ అతని చేతికిచ్చింది.

''ఏమిటిది'' అర్థంకాక అడిగాడు.

''నా రిజిగ్నేషన్ లెటర్'' చెప్పింది.

''ఏంటీ'' నోరు తెరిచాడు సురేష్.


అవును. నేను ఉద్యోగం చేయదల్చుకోలేదు. స్త్రీలు ఉద్యోగం చేసేది తమ ఆర్థిక స్వేచ్ఛకోసం. భర్త సరదాలకీ, సంతోషాలకీ మాత్రమే స్త్రీలు ఉద్యోగం చేయాలి అని మీరనుకుంటే అది పొరపాటు. నా తండ్రి వైద్యానికి కాస్త డబ్బు సహాయం చేసే ఆర్థిక స్వేచ్ఛ కూడా లేనపుడు ఈ చదువూ, ఈ జ్ఞానం, ఈ ఉద్యోగం అన్నీ వ్యర్థమే అనిపిస్తున్నాయి నాకు. అందుకే ఉద్యోగం మానేయాలనుకున్నాను. మా ఆఫీసులో ఇచ్చేయండి'' అని చెప్పి లోపలికి వెళ్ళిపోయింది సీత.

భార్య నిర్ణయానికి నోట మాట రాకుండా స్థాణువైపోయాడు సురేష్.

ఇప్పుడు పాతికవేలు వదులుకుంటే ఎక్కువ నష్టమా, లేక సీత ఉద్యోగం మానేస్తే ఎక్కువ నష్టమా అనే వ్యాపారాత్మకమైన ఆలోచన అతనిలో అపుడే మొదలయింది.

చివరికి అతను పాతికవేల నష్టానికే మొగ్గు చూపాడు. ■

## స్పేర్



ఆపరేషన్ ముగిసింది. పేషంట్ కళ్ళు తెరిచాడు. ఎదురుగా కనిపించిన డాక్టర్‌ను చూసి చేతులెత్తి దండం పెట్టాడు.

''అంతా సవ్యంగా జరిగిందయ్యా, కాని ఒక్క విషయానికే నువ్వు నన్ను క్షమించాలి. నీ కడుపులో కత్తెర మరిచిపోయాను'' అన్నాడు డాక్టర్.

పేషంట్ ఏ మాత్రం తొణక్కుండా ''కత్తెర చిన్నదా, పెద్దదా? డాక్టర్'' అని అడిగాడు.

అతని స్థితప్రజ్ఞతకు డాక్టర్ ఆశ్చర్యపోతూ ''చిన్నదే'' అన్నాడు.

''అయితే ఫీజుతో పాటు ఓ వంద ఎక్కువిస్తాను. రెండు కత్తెరలు కొనుక్కోండి. ఒకటి ఎక్కడయినా మరిచిపోయినా ఇంకోటి స్పేర్ వుంటుంది'' అన్నాడు పేషంట్.